7

సాక్షి విశాఖపట్నం

ఆదివారం । 13 । జూలై । 2025

సినీనటి శ్రీలీల నగరంలో సందడి చేశారు. జగదాంబ సెంటర్‌లో ఓ షాపింగ్‌మాల్ ప్రారంభోత్సవానికి విచ్చేసిన ఆమెను చూసేందుకు భారీగా అభిమానులు తరలివచ్చారు. ఈ సందర్భంగా శ్రీలీల వారితో ముచ్చటిస్తూ.. సెల్ఫీలు దిగారు.



నౌకాదళానికి నూతన శక్తి నిస్తార్



ఐఎన్ఎస్ నిస్తార్ స్వరూపమిదీ..

బరువు 9,350 టన్నులు

పొడవు 118.4 మీటర్లు

వెడల్పు	స్వదేశీ పరిజ్ఞానం
22.8 మీటర్లు	80 శాతం

ప్రాజెక్టు వ్యయం రూ.2,396 కోట్లు

18న తూర్పు నౌకాదళ అమ్ముల పొదిలోకి ఐఎన్ఎస్ నిస్తార్

- స్వదేశీ పరిజ్ఞానంతో తయారైన యుద్ధ నౌక
- హిందూస్థాన్ షిప్‌యార్డులో రూపకల్పన
- ఇటీవలే భారత నౌకాదళానికి అప్పగింత



ఐఎన్ఎస్ నిస్తార్

సాక్షి, విశాఖపట్నం: భారత్–పాక్ యుద్ధ సమయంలో విశాఖపట్నం సహా తూర్పు తీరాన్ని నాశనం చేయడానికి దూసుకొచ్చిన పీఎన్ఎస్ ఘాజీ జలాంతర్గామిని ఐఎన్ఎస్ నిస్తార్ యుద్ధనౌక ధ్వంసం చేసింది. దాయాది దేశంతో జరిగిన యుద్ధంలో చారిత్రక విజయాన్ని అందించిన ఆ నిస్తార్ 1989లో సేవల నుంచి నిష్క్రమించింది. ఇప్పుడు.. ఆ ప్రతిష్టాత్మక విజయానికి ప్రతీకగా, పూర్తిగా స్వదేశీ పరిజ్ఞానంతో నిర్మితమైన కొత్త ఐఎన్ఎస్ నిస్తార్ యుద్ధనౌక భారత నౌకాదళ అమ్ములపొదిలో చేరనుంది. హిందూస్థాన్ షిప్‌యార్డ్ నిర్మించిన ఈ డైవింగ్ సపోర్ట్ వెసల్‌ను ఈ నెల 18న భారత రక్షణ మంత్రి రాజ్‌నాథ్ సింగ్ జాతికి అంకితం చేయనున్నారు. విశాఖపట్నం కేంద్రంగా నిస్తార్ తన సేవలను అందించనుంది.

భారత రక్షణ రంగం నిస్తార్ నిర్మాణంతో కీలక మైలురాయిని అధిగమించింది. 'ఆత్మనిర్భర్ భారత్'లో భాగంగా పూర్తిస్థాయి స్వదేశీ పరిజ్ఞానంతో నౌకల తయారీకి ఉపక్రమించిన హిందూస్థాన్ షిప్‌యార్డ్ లిమిటెడ్ (హెచ్ఎస్ఎల్) సాంకేతిక సంస్కరణలు చేసుకుంటూ.. ఐఎన్ఎస్ నిస్తార్ యుద్ధనౌకను అందుబాటులోకి తీసుకొచ్చింది. దాదాపు 15 సార్లు సీ ట్రయల్స్‌ను విజయవంతంగా పూర్తి చేసుకున్న ఈ జలాంతర్గామి రక్షణ నౌక.. నౌకాదళ అమ్ములపొదిలో చేరి సేవలందించనుంది. నిస్తార్ క్లాస్ నౌకల రూపకల్పన, సామర్థ్యాలను ధ్రువీకరించేందుకు పలు సార్లు హార్బర్ ట్రయల్స్, సీ ట్రయల్స్ నిర్వహించారు. 'యార్డ్–11190' పేరుతో రూపొందించిన ఈ నౌకలో ఏర్పాటు చేసిన ఎయిర్/మిక్స్‌డ్ డైవింగ్ కాంప్లెక్స్ షిప్ 75 మీటర్ల లోతు వరకు డైవింగ్ చేయడానికి వీలు కల్పిస్తుంది. నీటి అడుగున డైవింగ్ సర్వేలు, తనిఖీలు నిర్వహించేందుకు ఇది కీలకంగా వ్యవహరిస్తుంది. సముద్ర గర్భం నుంచి 15 టన్నుల బరువును ఎత్తేందుకు వీలుగా నౌకలో మెరైన్ క్రేన్ కూడా ఏర్పాటు చేశారు.



విజయవంతంగా ఎయిర్, మిక్స్ గ్యాస్ డైవింగ్ సిస్టమ్స్ ట్రయల్స్ పూర్తి చేసిన షిప్‌యార్డ్ సిబ్బంది



నిస్తార్‌లో మెగా డీజిల్ జనరేటర్ ప్రారంభిస్తున్న హెచ్ఎస్ఎల్ అధికారులు

18న జాతికి అంకితం చేయనున్న రక్షణ మంత్రి

ఇటీవలే అన్ని పరీక్షలు విజయవంతంగా పూర్తి చేసిన హిందూస్థాన్ షిప్‌యార్డ్.. నిస్తార్‌ను భారత నౌకాదళానికి అప్పగించింది. ఈ నెల 18న విశాఖపట్నం వేదికగా జరిగే కార్యక్రమంలో ఈ యుద్ధనౌకను రాజ్‌నాథ్ సింగ్ జాతికి అంకితం చేయనున్నారు. అనంతరం తూర్పు నౌకాదళం నుంచి నిస్తార్ తన సేవలందిస్తుంది. నిస్తార్ క్లాస్‌లో మరో యుద్ధనౌక ఐఎన్ఎస్ నిపుణ్ కూడా షిప్‌యార్డ్‌లో సిద్ధం అవుతోంది. దీన్ని వచ్చే ఏడాది ఇండియన్ నేవీకి అప్పగించేలా పనులు చురుగ్గా నిర్వహిస్తున్నారు. 80 శాతం స్వదేశీ పరిజ్ఞానంతో ఒక నౌక తయారు కాగా.. ఇంకొకటి సిద్ధమవుతోంది. సాధారణంగా ప్రతి యుద్ధనౌకలోనూ 5 జనరేటర్లు ఉంటాయి. ఇప్పటివరకు 2 మెగావాట్ల డీజిల్ జనరేటర్లు మాత్రమే వార్‌షిప్స్‌లో వినియోగించారు. కానీ నిస్తార్‌కు మాత్రం 3 మెగావాట్ల జనరేటర్‌ను ప్రత్యేకంగా డిజైన్ చేశారు. నిస్తార్ 300 మీటర్ల లోతు వరకు కార్యకలాపాలు నిర్వహించగలదు. డీప్ సబ్‌మెరైన్స్ రెస్క్యూ వెహికల్‌తో అమర్చబడి, నిస్తార్ క్లాస్ షిప్ ఆపదలో ఉన్న జలాంతర్గాములకు కూడా సహాయం చేయగలదు. సముద్రంలో నిరంతర గస్తీ, పరిశోధన, రక్షణ కార్యకలాపాలకు నిస్తార్ కీలకంగా మారనుందని నౌకాదళ వర్గాలు వెల్లడించాయి.

విశాఖకు మరోసారి స్వచ్ఛ సర్వేక్షణ్ అవార్డు



డాబాగార్డెన్స్: విశాఖ మహానగరం మరోసారి కేంద్ర ప్రభుత్వం ప్రకటించిన స్వచ్ఛ సర్వేక్షణ్ అవార్డుకు ఎంపికైంది. ప్రతి సంవత్సరం కేంద్ర గృహ నిర్మాణం, పట్టణాభివృద్ధి మంత్రిత్వ శాఖ దేశవ్యాప్తంగా వివిధ ప్రమాణాల ఆధారంగా ఈ అవార్డులను అందజేస్తుంది. ఈసారి విశాఖ మహానగరానికి 'స్పెషల్ కేటగిరీ మినిస్టీరియల్ అవార్డు 'దక్కింది. ఈ నెల 17న దేశ రాజధాని ఢిల్లీలో జరిగే కార్యక్రమంలో ఈ అవార్డులను ప్రదానం చేయనున్నారు. స్వచ్ఛ భారత్ మిషన్‌లో భాగంగా నిర్వహించిన ఈ సర్వేలో పట్టణాల్లోని పరిశుభ్రత, వ్యర్థాల నిర్వహణ, పౌరుల సహకారం, సుస్థిర పరిష్కారాలు వంటి అంశాలను పరిగణలోకి తీసుకున్నారు. ఈ ప్రమాణాల మేరకు విశాఖ స్పెషల్ కేటగిరీలో అవార్డును దక్కించుకుంది. ఈ సందర్భంగా రాష్ట్ర ప్రభుత్వం నగర పౌరులు, అధికారులు, పారిశుద్ధ్య సిబ్బందిని అభినందించింది. ఈ అవార్డు పరిశుభ్రతపై అవగాహన మరింత పెంచేందుకు దోహదపడుతుందని అధికారులు ఆనందం వ్యక్తం చేశారు. కాగా.. విశాఖపట్నం ఈకో–విజయ్ కార్యక్రమం ద్వారా పర్యావరణ సుస్థిరత, పరిశుభ్రతలో రాణిస్తూ జాతీయ స్థాయిలో గుర్తింపు పొందింది. వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ముఖ్యమంత్రిగా ఉన్న సమయంలో పరిశుభ్రతలో విశాఖ అద్వితీయమైన ప్రగతి సాధించింది. 2020, 2021లో దేశంలోనే 9వ ర్యాంకు సాధించింది. 2022లో 4వ ర్యాంకుకు ఎగబాకింది. 2023 స్వచ్ఛ సర్వేక్షణ్ ర్యాంకుల్లో అదే స్థానాన్ని నిలబెట్టుకుని టాప్–5లో నిలిచింది.

ప్రజల భాగస్వామ్యంతోనే స్వచ్ఛ అవార్డులు



చెత్త నుంచి ఎరువు తయారీ యూనిట్‌ను పరిశీలిస్తున్న పట్టాభిరామ్

మధురవాడ: స్వచ్ఛ సర్వేక్షణ్–2024లో రాష్ట్రంలోని 5 నగరాలకు అవార్డులు రావడం గర్వకారణమని ఏపీ స్వచ్ఛాంధ్ర కార్పొరేషన్ చైర్మన్ కె.పట్టాభిరామ్ అన్నారు. విశాఖ నగరానికి జాతీయ స్థాయిలో స్పెషల్ కేటగిరీ మినిస్టీరియల్ అవార్డు లభించడం ఆనందంగా ఉందన్నారు. ప్రజా భాగస్వామ్యంతోనే ఇది సాధ్యమైందని చెప్పారు. జీవీఎంసీ కమిషనర్ కేతన్‌గార్గ్‌తో కలసి కాపులుప్పాడలోని జీవీఎంసీ డంపింగ్‌యార్డ్‌ను శనివారం ఆయన సందర్శించారు. ఇక్కడ బయోమైనింగ్ నిర్వహణను జిగ్మా గ్లోబల్ ఎన్విరాన్‌మెంట్ సొల్యూషన్స్ సంస్థ సక్రమంగా నిర్వహించాల్సిందేనన్నారు. ఘన వ్యర్థాలు నిల్వ చేసే బయోమైనింగ్ ప్రదేశంలో పచ్చదనాన్ని పెంపొందించి పర్యాటక ప్రాంతంగా అభివృద్ధి చేస్తామని హామీ ఇచ్చారు. 4వ ఫేజ్ బయోమైనింగ్ ప్రాంతాన్ని పరిశీలించి, అభివృద్ధికి పైలట్ ప్రాజెక్టు రూపొందిస్తామని చెప్పారు. ఈ వ్యర్థాలను తరలించేందుకు జీవీఎంసీకి రానున్న 2 నెలల్లో 95 ఎలక్ట్రిక్ వాహనాలు అందించనున్నామని తెలిపారు. జూలై 5 నాటికి 1.63లక్షల మెట్రిక్ టన్నుల బయోమైనింగ్ ప్రక్రియను చేపట్టడంలో జిగ్మా ఆలస్యం చేయడంపై ఆరా తీసి, సక్రమంగా చేయాలని ఆదేశించారు. జిందాల్ ప్లాంట్ విద్యుత్ ఉత్పత్తి 15 మెగా వాట్ల నుంచి 20 మెగా వాట్లకు పెంచాలని సూచించారు. జీవీఎంసీ ప్రధాన వైద్యాధికారి సురేష్‌కుమార్, జెడ్సీ కనక మహాలక్ష్మి, వెటర్నరీ అధికారి కిశోర్ పాల్గొన్నారు.

న్యూస్‌రీల్

వైఎస్సార్ సీపీ రాష్ట్ర బీసీ సెల్ కమిటీలో పలువురికి చోటు

సాక్షి, విశాఖపట్నం: వైఎస్సార్ సీపీ రాష్ట్ర బీసీ సెల్ కమిటీలో విశాఖకు చెందిన పలువురికి చోటు లభించింది. వైస్ ప్రెసిడెంట్‌గా కంటిరెడ్డి రామన్నపాత్రుడు (విశాఖ తూర్పు), రాష్ట్ర బీసీ సెల్ ప్రధాన కార్యదర్శిగా మళ్ల శ్రీనివాస నాయుడు (విశాఖ పశ్చిమ), రాష్ట్ర బీసీ సెల్ కార్యదర్శులుగా రాయుడు శ్రీనివాసరావు, పైడి ప్రతాప్ (విశాఖ ఉత్తర), రాష్ట్ర బీసీ సెల్ సంయుక్త కార్యదర్శిగా పెంటకోట సురేష్(విశాఖ పశ్చిమ) నియమితులయ్యారు. వైఎస్సార్ సీపీ అధ్యక్షుడు, మాజీ సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ఆదేశాల మేరకు శనివారం కేంద్ర పార్టీ కార్యాలయం ఉత్తర్వులు జారీ చేసింది.

16, 17 తేదీల్లో మాస్టర్ ప్లాన్‌పై అభ్యంతరాల స్వీకరణ

విశాఖ సిటీ: విశాఖపట్నం మాస్టర్ ప్లాన్–2041 పునఃపరిశీలన కోసం ఈ నెల 16, 17 తేదీల్లో ప్రజల నుంచి వినతులు స్వీకరించనున్నట్లు వీఎంఆర్‌డీఏ చైర్‌పర్సన్ ఎం.వి.ప్రణవ్‌గోపాల్ ఒక ప్రకటనలో తెలిపారు. మెట్రోపాలిటన్ కమిషనర్ కె.ఎస్.విశ్వనాథన్‌తో కలిసి బుధ, గురువారాల్లో ఉదయం 11 నుంచి సాయంత్రం 5 వరకు వీఎంఆర్‌డీఏ 3వ అంతస్తు సమావేశ మందిరంలో మాస్టర్ ప్లాన్‌పై ప్రజల నుంచి సలహాలు, సూచనలు స్వీకరిస్తామని వివరించారు.

ఐటీఐ అభ్యర్థులకు అప్రెంటిస్ మేళా రేపు

డాబాగార్డెన్స్: ఐటీఐ ఉత్తీర్ణులైన వారికి నరవలోని ప్రభుత్వ ఐటీఐలో ఈ నెల 14న ప్రధానమంత్రి అప్రెంటిస్ మేళా నిర్వహించనున్నట్లు ప్రిన్సిపాల్ బి.విజయలక్ష్మి ప్రకటనలో తెలిపారు. ఈస్ట్‌కోస్ట్ రైల్వే, కోరమాండల్, జయభేరి ఆటోమొబైల్స్, వీరరాఘవులు కన్‌స్ట్రక్షన్స్, భగవతి ప్రొడక్ట్స్, క్యాపిన్ టెక్నాలజీ, స్టీల్‌ప్లాంట్, వరుణ్‌మోటార్స్ తదితర సంస్థలు మేళాలో పాల్గొంటున్నాయని తెలియజేశారు. ఆసక్తి గల, ఐటీఐ ఉత్తీర్ణులైన అభ్యర్థులు ఒరిజనల్ సర్టిఫికెట్స్‌తో పాటు ఆధార్‌కార్డు, రెండు ఫొటోలతో హాజరు కావాలని పేర్కొన్నారు. మరిన్ని వివరాలకు 94918 13637 నంబరులో సంప్రదించాలని సూచించారు.

రేపు ఎస్టీ కమిషన్ చైర్మన్ రాక

మహారాణిపేట: ఆంధ్రప్రదేశ్ స్టేట్ ఎస్టీ కమిషన్ చైర్మన్ డాక్టర్ డి.వి.జి.శంకరరావు ఈనెల 14న విశాఖ వస్తున్నారు. ఉదయం 11 గంటలకు ఏయూలో రూల్ ఆఫ్ రిజర్వేషన్ మీద సమీక్ష నిర్వహిస్తారు. అనంతరం ఎస్టీ విద్యార్థులతో సమావేశమవుతారు. మధ్యాహ్నం 2.30 నుంచి 3 గంటల వరకు జీసీసీ మీద సమీక్ష నిర్వహిస్తారు.

ఉత్తరాంధ్రకు చంద్రబాబు తీరని అన్యాయం

వైఎస్సార్ సీపీ జిల్లా అధ్యక్షుడు కేకే రాజు



తాటిచెట్లపాలెం: ముఖ్యమంత్రి చంద్రబాబు ఉత్తరాంధ్రకు తీరని అన్యాయం చేస్తున్నారని వైఎస్సార్ సీపీ జిల్లా అధ్యక్షుడు కేకే రాజు ఆందోళన వ్యక్తం చేశారు. శనివారం అక్కయ్యపాలెంలోని షాదీఖానాలో విశాఖ ఉత్తర నియోజకవర్గ స్థాయి 'బాబు ష్యూరిటీ–మోసం గ్యారంటీ' కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సీఎం చంద్రబాబునాయుడు నాడు హైదరాబాద్, నేడు అమరావతి అని జపం చేస్తున్నారన్నారు. అమరావతి తప్ప చంద్రబాబుకు మరే ప్రాంతాలు గుర్తుకురావడం లేదన్నారు. మళ్లీ ఇప్పుడు అమరావతిలో మరో నలభైవేల ఎకరాల భూసమీకరణకు సిద్ధమవుతున్నారని తెలిపారు. ఈ విషయాలను ప్రజల్లోకి తీసుకువెళతామని స్పష్టం చేశారు. దివంగత నేత వైఎస్సార్ హయాంలోను, మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన రెడ్డి పాలనలో ఉత్తరాంధ్ర అభివృద్ధి చెందిందని తెలిపారు. చంద్రబాబు తీసుకొచ్చానని చెప్పుకుంటున్న గ్రీన్ హైడ్రోజన్, బల్క్ డ్రగ్ పార్క్‌లు గత వైఎస్సార్‌సీపీ ప్రభుత్వం హయాంలోనే వచ్చాయని తెలిపారు. చంద్రబాబు పాలనలో అవినీతి, ప్రజావ్యతిరేక విధానాలను ప్రజల్లోకి తీసుకెళ్తామని స్పష్టం చేశారు. ప్రభుత్వాన్ని ప్రశ్నిస్తున్న ప్రతిపక్ష నేతలను బెదిరింపులకు గురిచేస్తున్నారని, ప్రజాస్వామ్యంలో ఈ రకమైన వ్యవహారాలు తగవన్నారు. అధికారాన్ని దుర్వినియోగం చేస్తే, ప్రజలే తగిన బుద్ధి చెబుతారని హితవు పలికారు. చంద్రబాబు హామీలను నెరవేర్చే వరకు వైఎస్సార్ సీపీ తన పోరాటాన్ని కొనసాగిస్తుందన్నారు.

పారదర్శకంగా ఉద్యోగ నియామకాలే లక్ష్యం

- కేంద్ర మంత్రి రామ్మోహననాయుడు
- రోజ్‌గార్ మేళాలో పలువురికి నియామకపత్రాల అందజేత



అభ్యర్థికి నియామకపత్రాన్ని అందజేస్తున్న మంత్రి రామ్మోహన్‌నాయుడు, డీఆర్ఎం లలిత్ బోహ్రా

తాటిచెట్లపాలెం: రాజకీయ జోక్యం, సిఫారసులకు ఆస్కారం లేకుండా పారదర్శకంగా ఉద్యోగనియామకాలు చేపట్టడమే నరేంద్రమోదీ లక్ష్యమని, దీనికోసమే రోజ్‌గార్ మేళాలను నిర్వహించి లక్షలాదిమందికి నియామక పత్రాలు ఇప్పటికే అందజేశారని కేంద్ర పౌరవిమానయాన శాఖ మంత్రి కె.రామ్మోహన్‌నాయుడు తెలిపారు. ఈస్ట్‌కోస్ట్‌రైల్వే, వాల్తేర్ డివిజన్ ఆధ్వర్యంలో సాలగ్రామపురంలోని పోర్టు సాగరమాల కన్వెన్షన్స్ సెంటర్‌లో 16వ రోజ్‌గార్ మేళా శనివారం ఘనంగా జరిగింది. కేంద్ర పౌరవిమానయాన శాఖ మంత్రి ముఖ్య అతిథిగా పాల్గొని, జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ శనివారం దేశవ్యాప్తంగా 47 ప్రాంతాల్లో నియామకపత్రాలు అందజేసినట్టు చెప్పారు. విశాఖలో జరిగిన మేళాలో రైల్వే, పోస్టల్, హెచ్‌పీసీఎల్, యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, ఐఐఎం వంటి ప్రభుత్వ రంగ సంస్థల్లోని వివిధ విభాగాల్లో ఉద్యోగాలు పొందిన సుమారు 52మందికి అతిథుల చేతుల మీదుగా నియామక పత్రాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో వాల్తేర్ డివిజన్, డివిజనల్ రైల్వే మేనేజర్ లలిత్‌బోరా, విశాఖ ఉత్తర నియోజకవర్గ ఎమ్మెల్యే పి.విష్ణుకుమార్ రాజు, ఏడీఆర్ఎంలు మనోజ్‌కుమార్ సాహూ(ఆపరేషన్స్), ఈ.శాంతారాం(ఇన్‌ఫ్రా), సీనియర్ డీపీవో జూసుఫ్ కబీర్ అన్సారీ, పలు సంస్థల అధికారులు, ప్రతినిధులు పాల్గొన్నారు. అంతకుముందు ఈ కార్యక్రమాన్ని ప్రధాని నరేంద్ర మోదీ వర్చువల్‌గా ప్రారంభించి, ప్రసంగించారు.

విశాఖ రైళ్లకు కొత్త పేర్లు

మళ్లీ తెరపైకి ప్రతిపాదన

- 2022లో వాల్తేరు డివిజన్‌లోని 17 రైళ్లకు పేర్లు మార్చాలని విజ్ఞప్తి
- మూడేళ్లయినా స్పందించని జోన్ అధికారులు
- కొత్త జీఎం నియామకంతో మరోసారి తెరపైకి పేర్ల మార్పు అంశం
- వాల్తేరు ఎక్స్‌ప్రెస్, రుషికొండ, సింహాచలం, వంశధార, ఉక్కునగర్ తదితర పేర్ల ప్రతిపాదన



విశాఖ-కోరాపుట్ ఎక్స్‌ప్రెస్



విశాఖ- కిరండూల్ ఎక్స్‌ప్రెస్

సాక్షి, విశాఖపట్నం: దక్షిణ కోస్తా రైల్వే జోన్ ఏర్పాటుకు మార్గం సుగమం కావడంపై ఓ వైపు హర్షాతిరేకాలు వ్యక్తమవుతున్నా.. చారిత్రక ప్రశస్థి కలిగిన వాల్తేరు డివిజన్ కనుమరుగవుతుందేమోనన్న ఆందోళన అందరిలోనూ కొనసాగుతూనే ఉంది. జోన్ సరిహద్దుల డీపీఆర్‌లో స్వల్ప మార్పులు ఉండే సూచనలున్నాయని రైల్వేవర్గాలు చెబుతున్నా.. ఆ పరిస్థితులేమీ కనిపించడం లేదని అధికారిక వర్గాలు స్పష్టం చేస్తున్నాయి. ఈ నేపథ్యంలో పాత అంశం మళ్లీ తెరపైకి వచ్చింది. వాల్తేరు డివిజన్ వైభవాన్ని చాటిచెప్పేలా కొన్ని రైళ్లకు ఇక్కడి చారిత్రక పేర్లు పెట్టాలనే మూడేళ్ల క్రితం నాటి ప్రతిపాదన మరోసారి వినిపిస్తోంది. విశాఖ రైల్వే స్టేషన్ నుంచి రాకపోకలు సాగిస్తున్న వివిధ రైళ్లకు ఉత్తరాంధ్రకు సంబంధించిన ప్రముఖ పుణ్యక్షేత్రాలు, నదులు, ప్రాంతాల పేర్లు పెట్టాలంటూ 2022లో అప్పటి వాల్తేరు డీఆర్ఎం అనూప్‌కుమార్ సత్పతి ఈస్ట్‌కోస్ట్ రైల్వే జోన్ అధికారులకు లేఖ రాశారు. మొత్తం 17 రైళ్లకు మంచి పేర్లు సూచిస్తూ వాటిని మార్చే అంశంపై ఆలోచన చేయాలని కోరారు.

సామాన్యులు సైతం గుర్తించేలా..

ప్రస్తుతం నడుస్తున్న ఈ 17 రైళ్లకు సరైన పేర్లు లేవు. దీంతో ప్రయాణికులు ట్రైన్ నంబర్లు గుర్తుపెట్టుకునేందుకు ఇబ్బంది పడుతున్నారు. ఈ నేపథ్యంలో వాల్తేరు డివిజన్ పరిధిలోని వారసత్వ ప్రాంతాలు, చారిత్రక ఆనవాళ్లను ఈ రైళ్లకు పేర్లుగా పెడితే.. సామాన్య ప్రయాణికులు కూడా సులువుగా గుర్తించగలుగుతారు.

అయితే మూడేళ్ల క్రితం నాటి ఈ ప్రతిపాదనను అప్పటి ఈస్ట్ కోస్ట్ రైల్వే జోన్ అధికారులు బుట్టదాఖలు చేశారు. కొత్త జోన్ ఏర్పడేందుకు అడుగులు పడుతున్న నేపథ్యంలో వాల్తేరు చారిత్రక ఆనవాళ్లని కొనసాగించేందుకు ఈ 17 రైళ్లకు ప్రతిపాదించిన పేర్లు పెట్టాలంటూ రైల్ యూజర్స్ అసోసియేషన్ ప్రతినిధులు డిమాండ్ చేస్తున్నారు. జీఎం బాధ్యతలు తీసుకున్న తర్వాత ఈ ప్రతిపాదనను వివరించేందుకు సన్నద్ధమవుతున్నారు.

పేర్లు పెట్టాలని ప్రతిపాదిస్తున్న రైళ్లివే..

ట్రైన్ నం	నుంచి- వరకూ	ప్రతిపాదిత పేరు
12861/62	విశాఖ-కాచిగూడ-విశాఖ ఎక్స్‌ప్రెస్	వాల్తేరు ఎక్స్‌ప్రెస్
18519/20	విశాఖ-ఎల్‌టీటీ-విశాఖ ఎక్స్‌ప్రెస్	రుషికొండ ఎక్స్‌ప్రెస్
18551/52	విశాఖ-కిరండూల్-విశాఖ ఎక్స్‌ప్రెస్	దంతేశ్వరి ఎక్స్‌ప్రెస్
18514/13	విశాఖ-కిరండూల్-విశాఖ నైట్ ఎక్స్‌ప్రెస్	దండకారణ్య ఎక్స్‌ప్రెస్
22820/19	విశాఖ-భువనేశ్వర్ ఇంటర్ సిటీ ఎక్స్‌ప్రెస్	వంశధార ఎక్స్‌ప్రెస్
18518/17	విశాఖ-కోర్బా రైల్వే స్టేషన్	సింహాచలం ఎక్స్‌ప్రెస్
20811/12	విశాఖ-నాందేడ్ ఎక్స్‌ప్రెస్	మత్స్యకుండ్ ఎక్స్‌ప్రెస్
18512/11	విశాఖ-కోరాపుట్ ఇంటర్ సిటీ ఎక్స్‌ప్రెస్	కోలాబ్ ఎక్స్‌ప్రెస్
18573/74	విశాఖ-భగత్‌కీ కోఠీ ఎక్స్‌ప్రెస్	కురుసుర ఎక్స్‌ప్రెస్
18567/68	విశాఖ-కొల్లాం ఎక్స్‌ప్రెస్	సాగరకన్య ఎక్స్‌ప్రెస్
20816/15	విశాఖ-టాటా సూపర్‌ఫాస్ట్ ఎక్స్‌ప్రెస్	ఉక్కునగర్ ఎక్స్‌ప్రెస్
22869/70	విశాఖ-చెన్నై సెంట్రల్ (ఎంజీఆర్) సూ.ఫా ఎక్స్‌ప్రెస్	సువర్ణరేఖ ఎక్స్‌ప్రెస్
18503/04	విశాఖ-సాయినగర్ షిర్డీ ఎక్స్ ప్రెస్	ఎల్లోరా ఎక్స్‌ప్రెస్
22874/73	విశాఖ-దిఘా ఎక్స్‌ప్రెస్	గోస్తనీ ఎక్స్‌ప్రెస్
22847/48	విశాఖ-ఎల్‌టీటీ సూపర్ ఫాస్ట్ ఎక్స్‌ప్రెస్	ఛత్రపతి ఎక్స్‌ప్రెస్
20803/04	విశాఖ-గాంధీధామ్ ఎక్స్‌ప్రెస్	కచ్ ఆంధ్ర ఎక్స్‌ప్రెస్
22801/02	విశాఖ-చెన్నై సెంట్రల్ (ఎంజీఆర్) సూ.ఫా ఎక్స్‌ప్రెస్	సౌత్ కోస్ట్ ఎక్స్‌ప్రెస్

క్రికెట్ సందడి షురూ..

- ఆగస్టు 8 నుంచి ఏపీఎల్
- అక్టోబర్‌లో మహిళల వరల్డ్ కప్
- డిసెంబర్‌లో దక్షిణాఫ్రికాతో వన్డే

విశాఖ స్పోర్ట్స్: విశాఖ క్రికెట్ అభిమానులకు పండగే పండగ. రాబోయే కొద్ది నెలల పాటు నగరం క్రికెట్ జాతరతో హోరెత్తనుంది. స్థానిక ప్రతిభకు పట్టం కట్టే ఆంధ్ర ప్రీమియర్ లీగ్(ఏపీఎల్) నుంచి ప్రతిష్టాత్మక అంతర్జాతీయ మ్యాచ్‌ల వరకు.. డాక్టర్ వైఎస్ రాజశేఖరరెడ్డి ఏసీఏ–వీడీసీఏ క్రికెట్ స్టేడియం అంతులేని ఉత్సాహానికి వేదిక కానుంది. ఆంధ్ర ప్రీమియర్ లీగ్(ఏపీఎల్) నాలుగో సీజన్‌తో ఈ క్రికెట్ సందడి మొదలుకానుంది. ఈ సీజన్ అనేక మార్పులతో అభిమానులను అలరించడానికి సిద్ధమైంది. గత మూడు సీజన్లకు ప్రాతినిధ్యం వహించిన ఆరు జట్ల స్థానంలో ఈ సారి ఏడు సరికొత్త ఫ్రాంచైజీలు బరిలోకి దిగుతున్నాయి. దీంతో ఈ సీజన్‌లో మ్యాచ్‌ల సంఖ్య 15 నుంచి 25కి(నాలుగు ప్లేఆఫ్‌లతో సహా) పెరిగింది. ఇది టోర్నీలో మరింత పోటీని, ఉత్కంఠను నింపనుంది. ఈ సారి ఏపీఎల్ వేలంలో అండర్–16 ఆటగాళ్లకు కూడా అవకాశం కల్పించడం విశేషం. ప్రతి జట్టులో ఇద్దరు అండర్–19 ఆటగాళ్లు తప్పనిసరిగా ఉండాలనే నిబంధన కూడా ఉంది. అండర్–16 విషయంలో ఫ్రాంచైజీలదే తుది నిర్ణయం. ఈ నెల 14న 520 మంది ఆటగాళ్లతో భారీ వేలం జరగనుంది. అంతర్జాతీయ అనుభవం ఉన్న ఆటగాళ్లను ప్రత్యేక కేటగిరీలో, మిగిలిన వారిని వారి స్థాయిని బట్టి ఏ, బీ, సీ కేటగిరీలుగా విభజించారు. ఆగస్టు 8న టోర్నీ ప్రారంభమవుతుందని ఏపీఎల్ నిర్వాహక కమిటీ చైర్మన్ సుజయ్ కృష్ణ రంగారావు, ఏసీఏ కార్యదర్శి సతీష్‌బాబు తెలిపారు.



వివరాలను వెల్లడిస్తున్న ఏపీఎల్ చైర్మన్ సుజయ్ కృష్ణ రంగారావు, ఏసీఏ కార్యదర్శి సతీష్‌బాబు

కాగా.. ఏపీఎల్ ప్రారంభానికి ముందే, రాష్ట్ర స్థాయి క్రీడాకారిణులతో మూడు జట్లుగా వుమెన్స్ ప్రీమియర్ లీగ్ జరగనుంది. ఐసీసీ మహిళల వన్డే ప్రపంచ కప్ 2025లో భాగంగా ఐదు మ్యాచ్‌లకు విశాఖ ఆతిథ్యం ఇవ్వనుంది. సెప్టెంబర్–అక్టోబర్‌లో ఈ మ్యాచ్‌లు జరగనున్నాయి. ఆ తర్వాత కూడా విశాఖలో క్రికెట్ సందడి కొనసాగనుంది. డిసెంబర్ 6న భారత పురుషుల జట్టు దక్షిణాఫ్రికాతో వన్డే మ్యాచ్‌లో తలపడనుంది. వచ్చే ఏడాది ఆరంభంలో న్యూజిలాండ్‌తో టీ–20 మ్యాచ్ జరగనుంది.

ఆశ వర్కర్లకు కనీస వేతనాలు అమలు చేయాలి

ఏపీ ఆశ వర్కర్స్ యూనియన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ధనలక్ష్మి



సమావేశంలో మాట్లాడుతున్న ధనలక్ష్మి

డాబాగార్డెన్స్: ఆశ వర్కర్లకు కనీస వేతనాలు అమలు చేయాలని ఏపీ ఆశ వర్కర్స్ యూనియన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కె.ధనలక్ష్మి డిమాండ్ చేశారు. జగదాంబ జంక్షన్ సిటు కార్యాలయంలో శనివారం నిర్వహించిన యూనియన్ విశాఖ జిల్లా కమిటీ రెండో మహాసభలో ఆమె మాట్లాడారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చి ఏడాదైనా మేనిఫెస్టోలో పేర్కొన్న విధంగా ఆశ వర్కర్లకు కనీస వేతనాలను ఇంకా చెల్లించకపోవడాన్ని ఖండించారు. రిటైర్మెంట్ వయసు 62 ఏళ్లకు పెంచుతూ జీవో జారీ చేయాలని, మట్టి ఖర్చుల జీవో, ప్రసూతి..., ఇతర సెలవులు అమలు చేస్తూ జీవో విడుదల చేయాలని డిమాండ్ చేశారు. ఆగస్టులో నిర్వహించనున్న అఖిల భారత ఆశ వర్కర్ల సమ్మె విజయవంతం చేయాలని, వేతనాలు పెంచే వరకు పోరాటాలు కొనసాగించాలని పిలుపునిచ్చారు. సిటు విశాఖ జిల్లా ప్రధాన కార్యదర్శి ఆర్‌కేఎస్‌వీ కుమార్ మాట్లాడారు. అనంతరం 33 మందితో నూతన జిల్లా కమిటీని, 14 మందితో ఆఫీస్ బేరర్స్‌ను ఎన్నుకున్నారు. యూనియన్ గౌరవ అధ్యక్షురాలిగా పి.మణి, అధ్యక్షురాలిగా ఎస్.పద్మ, కార్యదర్శిగా వి.మేరీ, కోశాధికారిగా వై.సీతారత్నం ఎన్నికయ్యారు.

'శాంతి ఆశ్రమం' కేసులో ముగ్గురు మహిళల అరెస్ట్

ఎంవీపీకాలనీ: శాంతి ఆశ్రమం భూముల విషయంలో గతంలో ఇరువర్గాల మధ్య జరిగిన గొడవకు సంబంధించి ముగ్గురు మహిళలను ఎంవీపీ పోలీసులు అరెస్టు చేశారు. సుప్రీం కోర్టు ఆదేశాల మేరకు శాంతి ఆశ్రమం భూములను ఆశ్రమం ట్రస్ట్‌కు అప్పగించాల్సి ఉన్నా..కార్యరూపం దాల్చలేదు. దీంతో ఆ భూముల స్వాధీనం కోసం అటు ఆశ్రమం ప్రతినిధులు నియమించుకున్న వ్యక్తులకు, భూమి స్వాధీనంలో ఉన్న సిద్ధార్థ అనే వ్యక్తి నియమించుకున్న వ్యక్తులకు మధ్య గత మేలో గొడవ జరిగింది. దీంతో పోలీసులు ఆయా గ్రూపులకు చెందిన వారిపై హత్యాయత్నం కేసులు నమోదు చేశారు. ఆ గొడవలో పాల్గొన్న ముగ్గురు మహిళలను తాజా అరెస్ట్ చేసి, రిమాండ్‌కు పంపారు. ఈ కేసులో ప్రధాన నిందితులుగా ఉన్న వ్యక్తులను మాత్రం అరెస్ట్ చేయకుండా తాత్సారం చేస్తుండడంపై అనుమానాలు వ్యక్తమవుతున్నాయి.

BFO 2025 BEST FLASH OFFERS

పెళ్ళి పెట్టుబడి చీరలపై భారీ తగ్గింపు
50% నుండి 60% వరకు తగ్గింపు

JSR SILKS
జగదాంబ థియేటర్ కాంప్లెక్స్, జగదాంబ సెంటర్, విశాఖపట్నం.

రైల్ వన్
అన్ని సేవలు ఒకే యాప్‌లో..

- ఇక మల్టీపుల్ రైల్వే యాప్‌లకు బైబై
- రైల్వే వన్ యాప్‌ను ప్రారంభించిన భారతీయ రైల్వే
- ప్లాట్ ఫాం టికెట్ నుంచి రైలు స్టేటస్ వరకు వివరాలు లభ్యం

సాక్షి, విశాఖపట్నం: ప్లాట్‌ఫాం టికెట్‌కు ఒక యాప్.. టికెట్ రిజర్వేషన్‌కు ఒక యాప్.. రైల్లో భోజనం కోసం మరొక యాప్.. రైలు రన్నింగ్ స్టేటస్ తెలుసుకోవడానికి ఇంకో యాప్... ఇలా రైలు సేవల కోసం మొబైల్ యాప్‌లతో నిండిపోయే రోజులకు రైల్వే మంత్రిత్వ శాఖ చెక్ పెట్టింది. రైలు ప్రయాణానికి సంబంధించిన అన్ని సమగ్ర సేవలను ఒకే గొడుగు కిందకు తీసుకువస్తూ 'రైల్‌వన్' పేరుతో ఒక యాప్‌ను ప్రవేశపెట్టింది. ఈ యాప్‌తో ప్రయాణికులకు సులభంగా, సౌకర్యవంతంగా సేవలు పొందే వీలు కలిగింది.

సీఆర్ఐఎస్ 40 ఏళ్ల కానుక

కేంద్రీయ రైల్వే సమాచార వ్యవస్థ (సీఆర్ఐఎస్) ఏర్పాటై నాలుగు దశాబ్దాలు గడిచాయి. ఈ తరుణంలో ప్రయాణికులకు ప్రత్యేక కానుకగా భారతీయ రైల్వే శాఖ 'రైల్‌వన్' యాప్‌ను ఆవిష్కరించింది. ప్రస్తుతం ఉన్న రైలు ప్రయాణాలకు సంబంధించిన అన్ని యాప్‌లతో పోలిస్తే.. రైల్ వన్ ఒక 'సూపర్ యాప్' అని అధికారులు చెబుతున్నారు. ప్రస్తుతం అన్ రిజర్వ్‌డ్ టికెట్ లేదా ప్లాట్‌ఫాం టికెట్, సీజన్ టికెట్ తీసుకోవాలంటే యూటీఎస్ యాప్‌ను వినియోగిస్తున్నారు. అదేవిధంగా రిజర్వ్‌డ్ టికెట్ బుకింగ్ కోసం ఐఆర్‌సీటీసీ రైల్ కనెక్ట్, ఆహారం ఆర్డర్ చేసేందుకు ఫుడ్ ఆన్ ట్రాక్, రైలు రన్నింగ్ స్టేటస్ కోసం నేషనల్ ట్రైన్ ఎంక్వయిరీ సిస్టమ్ (ఎన్‌టీఈఎస్) యాప్‌లు వేర్వేరుగా అందుబాటులో ఉన్నాయి. ఇకపై ప్రయాణికులకు ఒకే చోట అన్ని సౌకర్యాలు కల్పించే లక్ష్యంతో ఈ సూపర్ యాప్‌ను తీసుకువచ్చింది. ఐఆర్‌సీటీసీ రిజర్వ్‌డ్, అన్ రిజర్వ్‌డ్, ప్లాట్‌ఫాం టికెట్లను బుక్ చేసుకోవడం, పీఎన్‌ఆర్ స్టేటస్, రైలు స్టేటస్ ట్రాక్, కోచ్ పొజిషన్, రైల్ మదద్ సేవలు అందించడంతో పాటు ప్రయాణికుల అభిప్రాయాలను కూడా ఒకే యాప్‌లో ట్రాక్ చేసేలా దీన్ని రూపొందించారు. స్పష్టమైన ఇంటర్‌ఫేస్‌తో వినియోగదారులకు మెరుగైన అనుభవం అందించేలా భారతీయ రైల్వే అన్ని సేవలను ఇలా ఒకే చోట ఏకీకృతం చేసింది. ఈ యాప్‌లో ఒకేసారి సైన్ ఇన్ అవడంతో ఎక్కువ పాస్‌వర్డ్‌లు గుర్తుంచుకోవాల్సిన పని తప్పుతుంది.

ఇలా లాగిన్ అవ్వండి: ఆండ్రాయిడ్ ఫోన్లు వినియోగించేవారు ప్లే స్టోర్, ఐవోఎస్ యూజర్లు యాప్ స్టోర్ నుంచి రైల్ వన్ యాప్‌ను డౌన్‌లోడ్ చేసుకోవచ్చు. ఆ తర్వాత యూజర్ రిజిస్ట్రేషన్ ప్రక్రియ పూర్తి చేయాలి. ఐఆర్‌సీటీసీ రైల్ కనెక్ట్, యూటీఎస్ అకౌంట్ వివరాలతో సులభంగా లాగిన్ అవ్వొచ్చు. ఒకసారి యూజర్ రిజిస్ట్రేషన్ పూర్తి చేసుకున్నాక ఎం-పిన్, బయోమెట్రిక్ లాగిన్స్‌తో వేగంగా యాప్‌ను యాక్సెస్ చేసే వెసులుబాటు కూడా ఉంది. గెస్ట్ లాగిన్ ఆప్షన్‌తో కూడా యాప్‌ను ఓపెన్ చేయొచ్చు. అయితే అవసరమైన వివరాలు పొందుపరచాల్సి ఉంటుంది. ప్రస్తుతం ఈ యాప్ ఇంగ్లిష్, హిందీ భాషల్లో అందుబాటులో ఉంది. త్వరలోనే తెలుగు, తమిళం, కన్నడ, మలయాళం, బెంగాలీ, ఇతర భారతీయ భాషల్లోనూ అందుబాటులోకి తీసుకురావడానికి రైల్వే మంత్రిత్వ శాఖ సన్నాహాలు చేస్తోంది.

లభించే సేవలివే..

ఈ యాప్‌లో రైలు ప్రయాణానికి సంబంధించిన అన్ని సేవలు ఒకే చోట అందుబాటులో ఉన్నాయి. ప్రయాణాన్ని ప్లాన్ చేసుకునేందుకు రిజర్వ్‌డ్ టికెట్ బుకింగ్, తత్కాల్ టికెట్, జనరల్(అన్ రిజర్వ్‌డ్) టికెట్, సీజన్ టికెట్, ప్లాట్‌ఫాం టికెట్ బుకింగ్ సేవలు ఉన్నాయి. అంతేకాక రైళ్ల సమాచారం, పీఎన్‌ఆర్ స్టేటస్, కోచ్ పొజిషన్, రైలును ట్రాక్ చేయడం, ఫుడ్ ఆర్డర్ చేయడంతోపాటు రిఫండ్ కోసం దరఖాస్తు చేసుకునేందుకు 'ఫైల్ రిఫండ్'సర్వీస్ కూడా అందుబాటులో ఉంది. యాప్‌లో ఉన్న ఈ-వ్యాలెట్‌లో డబ్బులు యాడ్‌చేసుకుని బుకింగ్స్ చేసుకోవచ్చు. రైళ్లలో సహాయ సేవలు, పీఎన్‌ఆర్ ఎంక్వయిరీ, బెర్త్ ఎంక్వయిరీ వంటి సేవలు రైల్‌వన్‌లో లభ్యమవుతున్నాయి.

కీళ్ళ మార్పిడికి కేర్ ఆఫ్ క్యూ 1 హాస్పిటల్స్



క్యూ వన్ హాస్పిటల్ చీఫ్, జాయింట్ రీప్లేస్‌మెంట్ సర్జన్ డాక్టర్ టి.రమణమూర్తి

విశాఖపట్నం: విశాఖపట్నం అరిలోవ హెల్త్ సిటీ క్యూ1 ఆస్పత్రిలో రోగులకు 100 పడకలు, అత్యున్నత నైపుణ్యం కలిగిన వైద్య నిపుణుల బృందంతో అత్యాధునిక వైద్య సేవలు అందిస్తున్నారు. హెల్త్ సిటీ సముదాయంలో క్యూ 1 ఆస్పత్రిలో రోబోటిక్ కీళ్ల మార్పిడి సేవలందిస్తూ రాష్ట్రంలో మేటిగా నిలిచి, నగరంలో క్యూ1 అత్యుత్తమ ఆర్థోపెడిక్ సేవలు అందిస్తోంది. ఇక్కడ వేల మందికి కీళ్ల మార్పిడి సర్జరీలు చేశారు. ఆర్థోపెడిక్ సర్జరీలో 16 ఏళ్ల సుదీర్ఘ అనుభవం కలిగిన డాక్టర్ రమణమూర్తి టి. 2021లో ఆంధ్రప్రదేశ్‌లో రోబోటిక్ – సహాయక జాయింట్ రీప్లేస్‌మెంట్ సర్జరీలను ప్రవేశ పెట్టారు. ఆయన నైపుణ్యం మరియు అంకితభావం ఆర్థోపెడిక్ కేర్ యొక్క దృశ్యాన్ని మార్చడమే కాకుండా, శస్త్రచికిత్సా నైపుణ్యం, రోగి ఫలితాల కోసం కొత్త ప్రమాణాలను కూడా నిర్దేశించాయి. ఆర్థరైటిస్‌తో బాధపడుతున్నవారికి ఈ ఆస్పత్రి వరంలా మారింది.

రాష్ట్రంలో మొదటి రోబోటిక్ శస్త్ర చికిత్సలు : రోబోటిక్ జాయింట్ రీప్లేస్‌మెంట్ సెంటర్‌ను రాష్ట్రంలోనే మొదటిసారిగా క్యూ1లోనే ఏర్పాటు చేశారు. ఇక్కడ రోబోటిక్ సాయంతో అత్యంత సులువుగా కీళ్లమార్పిడి చేస్తున్నారు. ఏళ్ల తరబడి ఆర్థరైటిస్‌తో బాధపడుతున్న వారికి ఆర్థోపెడిక్ నిపుణుడు డాక్టర్ రమణమూర్తి టి. ఆధ్వర్యంలో సర్జరీలు జరుగుతున్నాయి. ఇక్కడ పూర్తి మోకాలి మార్పిడి, పార్షియల్ మోకాలి మార్పిడి చేస్తున్నారు. ఈ మార్పిడి విధానంలో రోగి సౌలభ్యం కోసం వివిధ రకాల మెటల్‌తో తయారుచేసిన బ్లాక్ నీ, గోల్డెన్ నీ ఉపయోగిస్తున్నారు. శస్త్ర చికిత్సకు కావాల్సిన అత్యాధునిక యంత్రాలు, పనిముట్లు అందుబాటులో ఉన్నాయి. రాష్ట్రంలో మరెక్కడా అందుబాటులో లేని రోబోటిక్ జాయింట్ రీప్లేస్‌మెంట్స్ టెక్నాలజీతో కీళ్ల మార్పిడులను క్యూ1లో చేస్తున్నారు. కీళ్ల మార్పిడికి ప్రత్యేకంగా అడ్వాన్స్‌డ్ లామినర్ ఫ్లో ఆపరేషన్ థియేటర్లు, కీళ్ల వ్యాధులను నిర్ధారించే అన్ని రకాల రేడియాలజీ సదుపాయాలు సిద్ధంగా ఉంటాయి.

కీళ్ల నొప్పుల నివారణ గురించి డాక్టర్ రమణమూర్తి గారి మాటల్లోనే.. 'మా రోగులకు అత్యున్నత నాణ్యత గల సంరక్షణను అందించడానికి మేము కట్టుబడి ఉన్నాము. రోబోటిక్–సహాయక శస్త్రచికిత్సల పరిచయం కీళ్ల మార్పిడి యొక్క ఖచ్చితత్వం మరియు విజయ రేటును గణనీయంగా మెరుగుపరిచింది. ఇది వేగంగా కోలుకోవడానికి, రోగి సంతృప్తిని మెరుగుపరచడానికి దారితీసింది' అని డాక్టర్ రమణమూర్తి టి. అన్నారు. మా రోగుల విభిన్న అవసరాలను తీర్చడానికి అధునాతన సాంకేతికతను కారుణ్య సంరక్షణతో మిళితం చేస్తూ, ఆర్థోపెడిక్ ఆవిష్కరణలలో క్యూ1 హాస్పిటల్స్ అగ్రగామిగా కొనసాగుతోంది మరియు మా సిబ్బంది అంకితభావంతో పనిచేస్తున్నాము. అత్యాధునిక సాంకేతికతతో ఆర్థోపెడిక్ సర్జరీలలో క్యూ1 హాస్పిటల్ మైలురాయిని సాధించింది.

20,000 పైగా సర్జరీలు : విశాఖలో క్యూ1 ప్రారంభించినప్పటి నుంచి కీళ్ల మార్పిడి సర్జరీలు చేస్తున్నాం. నా సుదీర్ఘ అనుభవంలో ఇప్పటివరకు 20,000 పైగా మోకాళ్లు మార్పిడి శస్త్ర చికిత్సలు చేశాం. ఇక్కడ నీ, హిప్, షోల్డర్, ఎల్బోలకు జాయింట్ రీప్లేస్‌మెంట్‌లు జరిపాం. కీళ్ల సర్జరీలో గోల్డెన్ నీ, బ్లాక్ నీ రీప్లేస్‌మెంట్ చేస్తున్నాం. ఆర్థ్రోస్కోపీ ద్వారా లిగమెంట్ రీకన్‌స్ట్రక్షన్ అండ్ మెనిస్కస్ రిపేర్ చేస్తున్నాం. ఆపరేషన్ జరిగిన రెండు రోజుల్లోనే నడక ప్రారంభించవచ్చు. సర్జరీ జరిగిన వారంలో ఇంటికి పంపించేస్తాం. ఇంటి వద్ద క్రమం తప్పకుండా వ్యాయామం చేయడం ద్వారా నొప్పి రానురాను తగ్గుతుంది. దీంతో పాటు ఫిజియోథెరపీ, సైక్లింగ్, ఈత చేయడం మంచిది. సర్జరీ జరిగినప్పటి నుంచి ఎలాంటి నియమాలు లేకుండా ఆహారం తినవచ్చు. ఒకసారి సర్జరీ చేసిన తర్వాత సుమారు 20 సంవత్సరాల వరకు ఆ సమస్య రాకుండా ఉంటుంది. మరిన్ని వివరాల కోసం సెల్ : 9966700002, వెబ్‌సైట్: www.q1hospitals.comలో సంప్రదించండి.

– డాక్టర్ టి. రమణమూర్తి ADVT

సకాలంలో చికిత్స.. యువకుడికి సాంత్వన

సత్వరం స్పందించిన ఆర్‌పీఎఫ్



యువకుడితో ఆర్పీఎఫ్ సిబ్బంది

గోపాలపట్నం: ఆర్పీఎఫ్ సిబ్బంది సకాలంలో స్పందించి గుండెనొప్పితో బాధపడుతున్న ఓ యువకుడికి వెంటనే చికిత్స అందేలా చర్యలు తీసుకోవడంతో ప్రమాదం నుంచి బయటపడ్డాడు. రైల్వే పోలీసులు తెలిపిన వివరాలు ఇలా ఉన్నాయి. ఇటీవల జరిగిన గిరిప్రదక్షిణలో పాల్గొనేందుకు ఖరగ్‌పూర్ నుంచి వెలుపుల మనోహర్ విశాఖ వచ్చాడు. సింహాచలంలో ఉన్న బంధువుల ఇంట్లో ఉన్నాడు. గిరిప్రదక్షిణ అనంతరం శుక్రవారం రాత్రి షాలిమార్ ఎక్స్‌ప్రెస్‌లో విశాఖ నుంచి ఖరగ్‌పూర్‌కు బయలుదేరాడు. ట్రైన్ ఎక్కిన తరువాత కొద్ది సేపటికే ఏసీ బోగీలో ఉన్నా చెమటలు పట్టడంతో బంధువులకు సమాచారమందించాడు. వెంటనే సింహాచలం రైల్వే స్టేషన్‌కు చేరుకుని ఆర్‌పీఎఫ్ పోలీసులకు విషయం తెలియజేశారు. అదృష్టవశాత్తు రెడ్ సిగ్నల్ పడడంతో ఈ ట్రైన్ సింహాచలం రెండో నంబర్ ప్లాట్‌ఫారంపై ఆగింది. దీంతో హుటాహుటిన వీల్‌చైర్‌తో వెళ్లి బాధితుడిని ట్రైన్ దించారు. 108కు ఫోన్ చేసినా స్పందించకపోవడంతో ఏఎస్ఐ సీతారామ్ తన ద్విచక్ర వాహనంపై గోపాలపట్నం బెహరా ఆస్పత్రికి తరలించారు. అక్కడ చికిత్స అందించిన తరువాత అతని ఆరోగ్యం కుదుట పడింది. ఉదయం వరకు వైద్యుల పర్యవేక్షణలో ఉంచి పంపించారు. సకాలంలో స్పందించి వైద్య సేవలు అందే విధంగా కృషి చేసిన రైల్వే పోలీసులకు మనోహర్, అతని బంధువులు కృతజ్ఞతలు తెలిపారు.

పి-4 అమలుకు అన్ని ఆస్పత్రులు సహకరించాలి



మాట్లాడుతున్న డీఎంహెచ్‌వో జగదీశ్వరరావు

మహారాణిపేట: పబ్లిక్, ప్రైవేట్ పీపుల్ పార్టనర్‌షిప్ (పి–4) అమలుకు అన్ని ప్రభుత్వ, ప్రైవేట్ ఆస్పత్రులు సహకరించాలని జిల్లా వైద్య ఆరోగ్యశాఖాధికారి పి.జగదీశ్వరరావు కోరారు. జగదాంబ కూడలిలోని బిల్ జంక్షన్‌లో ఇండియన్ మెడికల్ అసోసియేషన్, ఆంధ్రా మెడికల్ కళాశాల ఓల్డ్ స్టూడెంట్స్ అసోసియేషన్, నవరతన్ చారిటబుల్ ట్రస్ట్ (వరుణ్ గ్రూప్), శంకర్ ఫౌండేషన్ తదితర సంస్థల ప్రతినిధులతో పి–4 సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా డీఎంహెచ్‌వో మాట్లాడుతూ బంగారు కుటుంబం–మార్గదర్శి గురించి ఆస్పత్రుల ప్రతినిధులకు వివరించారు. ప్రతి ఆస్పత్రి నుంచి కనీసం అయిదుగురు మార్గదర్శకులు ఉండేలా చర్యలు తీసుకోవాలన్నారు. ఇండియన్ మెడికల్ అసోసియేషన్ జిల్లా అధ్యక్షుడు డాక్టర్ మురళీమోహన్ మాట్లాడుతూ పి–4కు సంబంధించి మార్గదర్శకాలను పంపిస్తామన్నారు. ఆంధ్రా మెడికల్ కాలేజీ ఓల్డ్ స్టూడెంట్స్ అసోసియేషన్‌కు చెందిన డాక్టర్ జె.సరోజిని, ఎన్టీఆర్ వైద్య సేవ జిల్లా సమన్వయకర్త డాక్టర్ కె.అప్పారావు, లయన్స్ క్యాన్సర్ ఆస్పత్రి డాక్టర్ కల్యాణ్ ప్రసాద్, సూర్య ఆస్పత్రి డాక్టర్ ధవళ భాస్కరరావు, కిమ్స్ ఐకాన్ లైజన్ అధికారి పార్థసారథి, రెయిన్‌బో ఆస్పత్రి డాక్టర్ వినీత్, జిల్లా మీడియా విస్తరణాధికారి బి.నాగేశ్వరరావు, తదితరులు పాల్గొన్నారు.

ప్రభుత్వ రంగ సంస్థల పటిష్టతకు సూచనలు చేస్తాం

పబ్లిక్ అండర్ టేకింగ్స్ కమిటీ చైర్మన్ కూన రవికుమార్



సమావేశంలో మాట్లాడుతున్న పబ్లిక్ అండర్ టేకింగ్స్ కమిటీ చైర్మన్ కూన రవికుమార్

మహారాణిపేట: రాష్ట్రంలోని ప్రభుత్వ రంగ సంస్థల పటిష్టతకు అవసరమైన సూచనలను ప్రభుత్వానికి చేస్తామని పబ్లిక్ అండర్ టేకింగ్స్ కమిటీ చైర్మన్ కూన రవికుమార్ చెప్పారు. రెండు రోజులపాటు విశాఖలో జరిపిన పర్యటనలో 12 సంస్థల కార్యకలాపాలపై సమీక్షించి వాటి పనితీరు, నిర్వహణ, ఆయా సంస్థల ఆడిట్ గురించి తెలుసుకున్నామన్నారు. సమావేశం అనంతరం మీడియాతో ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలోని పలు ప్రభుత్వ రంగ సంస్థలు కొన్నేళ్లుగా తమ సంస్థల ఆడిట్ నివేదికలను, వార్షిక నివేదికలను అసెంబ్లీకి సమర్పించడం లేదనే విషయాన్ని గుర్తించామన్నారు. గిరిజన సహకార సంస్థ గత పదేళ్లుగా, మెడ్‌టెక్ జోన్, మెడ్‌వ్యాలీ, ఏపెరల్ పార్క్ తదితర సంస్థలు ఆరేళ్లుగా, ఆర్టీసీ ఐదేళ్లుగా, పర్యాటక సంస్థ, గ్రేటర్ విశాఖ స్మార్ట్ సిటీ కార్పొరేషన్ నాలుగేళ్లుగా ఆడిట్ నివేదికలను సమర్పించలేదన్నారు.

రెండో రోజు ఆరు సంస్థలపై సమీక్ష

ఈ కమిటీ శనివారం రెండో రోజు కలెక్టరేట్‌లో ఆరు ప్రభుత్వ రంగ సంస్థల కార్యకలాపాలు, ఆర్థిక నివేదికలపై సమీక్షించింది. ఈపీడీసీఎల్ సీఎండీ పృథ్వీతేజ్ తమ సంస్థ కార్యకలాపాలపై పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా వివరించారు. మెడ్ వ్యాలీపై సంస్థ సీఈవో దిలీప్‌కుమార్ చేకూరి, బయో వ్యాలీపై సీఈవో డా.సుశీల, జీసీసీపై జీఎం సంధ్యారాణి, ఏపెరల్ పార్కుపై చేనేత జౌళీ శాఖ ఏడీ మురళీకృష్ణ తదితరులు వివరించారు. ఆర్టీసీ తరపున ఈడీ హాజరుకాకపోవడంపై అసంతృప్తి వ్యక్తం చేసింది. సభ్యులు భూమిరెడ్డి రాంగోపాల్ రెడ్డి, నడికుదిటి ఈశ్వరరావు, ఆర్.వి.ఎస్.కె.కె.రంగారావు, అయితాబత్తుల ఆనందరావు, గిడ్డి సత్యనారాయణ, వర్ల కుమార్ రాజ, కమిటీ సంయుక్త కార్యదర్శి పి.వి.సుబ్బారెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

ఊబకాయులకు విజయవంతంగా మోకాలి శస్త్రచికిత్సలు



మహిళకు శస్త్ర చికిత్స చేసిన కిమ్స్ వైద్యుడు

మహారాణిపేట: బరువు ఎక్కువగా ఉన్న ఇద్దరు వ్యక్తులకు మోకాలి శస్త్రచికిత్సలను గురుద్వారాలోని కిమ్స్ ఐకాన్ ఆసుపత్రిలో డాక్టర్ కొల్లూరు రవితేజ విజయవంతంగా నిర్వహించారు. 24 ఏళ్ల యువకుడు(136 కిలోలు) ఆటలాడుకుంటున్న సమయంలో కాలికి గాయం కావడంతో పీసీఎల్ (యాంటీరియర్ క్రూషియేట్ లిగమెంట్), మెనిస్కస్ దెబ్బతిన్నాయి. అలాగే 32 ఏళ్ల నర్సు(150 కిలోలు) కాలు జారి పడిపోవడంతో ఏసీఎల్, ఎంసీఎల్ పూర్తిగా, టీసీఎల్, ఎల్‌సీఎల్ పాక్షికంగా దెబ్బతిన్నాయి. ఈ ఇద్దరూ ఊబకాయంతో బాధపడుతున్నందున కాలు మడవటం కష్టమైంది. దీంతో డాక్టర్ రవితేజ ఆర్థ్రోస్కోపీ పద్ధతిలో కీ హోల్ శస్త్రచికిత్సలు చేసి వారిని సాధారణంగా నడిపించారు. శస్త్రచికిత్స తర్వాత ఫిజియోథెరపీ చాలా ముఖ్యమని డాక్టర్ రవితేజ తెలిపారు. యువకుడికి శస్త్రచికిత్స చేసిన రెండో రోజు నుంచే నడిపించడం ప్రారంభించామని, నర్సుకు మాత్రం ఆరు వారాల సమయం పట్టిందన్నారు. ఇద్దరికీ మెనిస్కస్ చాలా ముఖ్యమన్నారు. భవిష్యత్తులో మోకాళ్లకు ఎలాంటి గాయాలు కాకుండా జాగ్రత్తలు తీసుకోవాలని, లేదంటే ఆర్థరైటిస్ వచ్చే ప్రమాదం ఉందని డాక్టర్ రవితేజ హెచ్చరించారు.

సండే క్లాసిఫైడ్స్ సాక్షి

FLAT FOR SALE
1 St Floor 2 BHK
Simhapuri Lay out
Vepagunta
West Face 850 Sft,
for Sale. Contact :
8121823515, 9493417450

VMRDA ప్లాట్లు అమ్మకం
AP RERA, LP no. 79 / 23
భోగాపురం టౌన్,
గరుడా లేఅవుట్
60feet రోడ్డు, జిప్‌రోడ్డు ఫేసింగ్
అన్ని సదుపాయాలతో.
90002 99698

PASSPORT LOST
I, CHAPPAIDI OSWIN BRAINARD, S/o Chappidi Aswald Brainard, Residing at D.No. 38-32-46/25, Parvathinagar, Marripalem, Visakhapatnam - 530018, (A.P). Misplace my Passport No. (B5398429). While I was Travelling from (My House) Marripalem to NAD. If anyone found my Passport. Please Contact : 94909 38225

PASSPORT LOST
I, MIRIYALA UMA MAHESWARA RAO, S/o Miriyala Atchi Babu, Residing at D.No. 7-13-41, Chitti Naidu Colony, ramalayam Veedhi, Old Gajuwaka, Visakhapatnam - 530026, (A.P). Lost my Passport bearing No. (W8080982). While I was Travelling from Gajuwaka to Autnagar by bike. If anyone found my Passport. Please Contact : 8143703650

WANTED
WANTED BAPTIST PASTOR
to work in
UNITED EMMANUEL CHURCH
Mindi Road, Ramnagar, BHPV Post, Visakhapatnam - 530012.
Apply by 25 July
Ph: 97045 17674
98495 56647

Real Estate

FLAT FOR SALE
- 2BHK Flat Sale. 840 Sft. UDS 44.4 (Sq.Ys), F-4, Ground Floor, Car Parking, Aradhana Appts., BLS Layout, Loan Available. Ph : 90521 30778 [V- 170]
- 1375sft, 3BHK, N/F, Fully Furnished, Carparking @ Nr.James School, Vivekanda Nagar, Yandada, Vizag. Ph : 99123 44426 [SCA25005710]
- అక్కయ్యపాలెం చెక్కుడు రాయ బిల్డింగ్ దగ్గర్లో కొత్త 2BHK ఫ్లాట్ 52 లక్షలకే అమ్మకం. ఫోన్ : 98663 21992 [V- 14103]
- Vizag, Lawsons Bay Colony : E/F, New 3 BHK (1750 S.ft) Flats sale. Ready to occupy : ✆ 98481 19567 / 90378 99999 [B-769]
- Akkayyapalem Sangam Office 750 SFt., First Floor Car Parking & Lift flat for Sale 9492456175 / 9849630753. [SCA25006021]

HOUSE FOR SALE
- VUDA 3 BHK Duplex Houses for Sale. 2400 Sft. with Car Parking at Sujathanagar Teachers Layout. Contact : 98482 15235, 0891-2558326 [V- 14067]
- పెందుర్తి పోలీస్ స్టేషన్ డౌన్ E/F 133 చ॥గ॥ కొత్త ఇల్లు సెల్లార్ + 2BHK & సాయిపురం (JCH) లే అవుట్‌లో E/F 209, N/F 150 గ॥ స్థలంలు అమ్మకం. 98853 57879, 99854 49346. [V- 146]

LEASE / RENT
- 50 Sft., W/F, Ground Floor, 40 Ft. Road, Dabagardens, SBI Colony, CMR Backside. Suitable for Clinics / Godown / Cloud Kitchen. 15K P.M. Ph : 94419 01707 [SCA25006143]

PLOT FOR SALE
- Ready to occupy : విజయనగరం జిల్లా, నెల్లిమర్ల మండలం, మధుపాడ గ్రామ పరిధిలో పంచాయితీ స్థలాలు 100 గజాలు 3.5 లక్షలకే. కావల్సినవారు సంప్ర. ఫోన్ : 63001 72408 [V- 2835]
- NSP Redsandal Farms / Become Billonaire / Invest 8.45L / 1065 Syds, 100 Trees / Upto 1 Cr. Imcome. Regn. Regd. Dev. Ag. Ph : 94904 22646 [V- 5046]

TO-LET
- 750 Sft. E/F, Commercial Space for Rent. Rent Rs. 50/- Sft. 1st Floor, Satya Suray Complex, Above Chandu Sweets, Opp. RTC Complex. Ph : 90595 54015 [V- 5083]
- First Floor for Offices beside Akkayyapalem Post Office, verynear to Seetammapeta main road, Rajendranagar 9100643365 [SCA25006216]
- అనకాపల్లి కొత్తూరు పంచాయతీ లోనే సాయినగర్ NH16 ప్రక్కన మూడు అంతస్థుల భవనము మరియు పెంటెన్ ప్రక్కన మూడు సెంట్లు లలో కారు పార్కింగ్ కలిగిన భవనంలో అద్దెకు లేదా లీజు ప్రాతిపదిన అద్దెకు కలదు.PhNo: 9866837052, 9494146286 [SCA25006123]

Services

BUSINESS OFFER
- Need Monthly Good Returns ? Good Investment & good Profits & Good Earnings. Sharing 70:30. Safe and Secure. 6301859174 [SCA25006206]
- Hyderabad based Healthcare Manufacturing Company is seeking business investors, Proven clientele, Good monthly Returns. 9063573311 [HA-267872]

తాజా వార్తల కోసం లాగాన్ అవ్వండి www.sakshi.com

PASSPORT LOST
I, Gurrapu Paul Sunil Dutt, S/o. G. Gurrapu Raja Rao (Late), resident of D.No: 1-56/41, Plot No.96, Dharmapuri Colony, P.M.Palem, Visakhapatnam-530041. I lost / misplaced the following my original Passport Bearing No.A4401172. While traveling from Visakhapatnam City to P.M.Palem on 15.06.2025. Lost my original Passport Bearing No.A4401172. If found please inform me at the below number: Cell: 63055 36460.

PASSPORT LOST
I, KOMMOJU SURESH, S/o Kommoju Thavudu, Residing at D.No. 9-78, Bhoolokanagar, Adivivaram, Simhachalam, Visakhapatnam - 530028, (A.P) Misplace my Passport No. (K6574048). While house shifting. If anyone found my Passport. Please Contact : 83098 00740

FURNITURE FOR SALE
- వైజాగ్ సీతమ్మపేట దగ్గర బట్టల షాప్ కి సంబందించిన వుడ్ కబోర్డ్స్,క్యాష్ కౌంటర్స్, టేబుల్స్,ఫర్నిచర్ కబోర్డ్ అమ్మకానికి కలవు. సంప్ర:9441886570,8919483306 [SCA-25006094]

GOLD LOANS
- లోకేష్ గోల్డ్ లోన్స్ :– బ్యాంక్/ప్రైవేట్ తాకట్టులో ఉన్న బంగారాన్ని విడిపించి అదే రోజు మార్కెట్ రేటుకు కొనబడును. సంప్ర :– 98484 88068/ 77992 23300 [V- 14035]

సినిమా వార్తల కోసం లాగిన్ అవ్వండి www.sakshi.com

CHANGE OF NAME
I, VINOD KUMAR CHENNUBOYINA, S/o Malyadri Chennuboyina previously called Vinod Kumar Chennuboyna Resident of Door No.9-7-40/7/2, Laxminagar Layout, Shivaji palem, Visakhapatnam, 530017, Now corrected my name from Vinod Kumar Chennuboyna to VINOD KUMAR CHENNUBOYINA. Henceforth my name will be spelt and read as VINOD KUMAR CHENNUBOYINA for all purposes

CHANGE OF NAME
I, PEDAPUDI LAKSHMI SUDHA, D/O PEDAPUDI MANIKYAM, W/O KURUBA RAJASEKHAR R/O H.No. 38-39-31/4, Sai Sunil Residency, FF-2, Bapuji Nagar, 104 Area, Visakhapatnam -530 007, Andhra Pradesh, have changed my name from PEDAPUDI LAKSHMI SUDHA (Before Marriage) to KURUBA LAKSHMI SUDHA (after Marriage). Henceforth, I Will be called KURUBA LAKSHMI SUDHA (New Name) For all purposes

Wanted
- బ్యాంకింగ్ రంగంలో పనిచేయుటకు మార్కెటింగ్ మేనేజర్స్, బ్రాంచ్ మేనేజర్స్, టెక్నికల్ మేనేజర్స్, సేల్స్ మేనేజర్స్, టీం లీడర్స్, M/F వ : 25సం.లోపు Qlf : 10th & డిగ్రీ, జీ :15k to 45k 92814 49302 [SCA25004965]
- కేర్ టేకర్స్, నర్సులు కావలెను. VJAలో ప్రముఖ హోమ్‌కేర్ సర్వీసెస్‌లో ఇంటివద్దనే వుండి పెద్ద వారిని చూసుకొనుటకు అనుభవంగల వర్కర్స్, మంచిజీతం ✆ 99121 15559, 91608 35559 [B- 136]
- Young Lady Receptionist Inter / Degree. Sal.: 12-14K. Hindi, English Speaking Preferred for DTDC Couriers, Autonagar, Vizag. Ph : 94907 44434 [SCA25006224]
- Wanted dedicated Teachers to Teach from LKG to VII. Degree with English Background. Those Interested. Part Time Teachers also. Ph : 94408 52109 [V- 2822]
- Wanted : Site Engineers Qualf : Diploma / B.Tech Electrical (Freshers only). Cont : 63001 55248. [SCA25006158]
- Immediate joining for AYYAPPA AGENCIES Banking Collections Dept, required Collection Executives Only DRA Candidates @ Vizag, Contact: 6305419824 [SCA25006223]
- హైదరాబాద్‌లోని వృద్ధాశ్రమంలో పని చేయుటకు నర్సులు, కేర్ టేకర్లు, ఆడ/మగ/జంట కావలెను. ఫోన్: 9347556162 / 8309615249 [HA-58956]

గమనిక
సాక్షి తెలుగు దినపత్రికలో రోజూ ప్రచురించే క్లాసిఫైడ్ ప్రకటనలు చదివి, వాటిని నిశితంగా పరిశీలించిన పిదప ప్రతిస్పందించాల్సిందిగా మా పాఠకులను కోరడమైనది. ప్రకటనదారు తెలిపే లేదా క్లెయిమ్ చేసే వాటితో ఈ వార్తా పత్రికకు ఎలాంటి సంబంధం లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

ప్రకటన గోరంత! స్పందన కొండంత!! సాక్షి క్లాసిఫైడ్స్ లలితానగర్, అక్కయ్యపాలెం, విశాఖపట్నం - 16.
అద్దెకు • అమ్మకం • రియల్ ఎస్టేట్ • ఫర్నిచర్స్ • ఆటోమొబైల్స్ • కంప్యూటర్స్ • సర్వీసెస్ • కావలెను

మురళీనగర్, మాధవధార	90101 33346
NAD, కంచరపాలెం	90108 10033
గోపాలపట్నం, పెందుర్తి	70759 89701
సీతమ్మధార, ద్వారకానగర్	90100 55116
దాబాగార్డెన్స్, జగదాంబ MVP కోలనీ, మద్దిలపాలెం	90101 96663
గాజువాక	97059 33394

విశాఖపట్నం, అనకాపల్లి + అల్లూరి జిల్లా
నాలుగు లైన్లు రూ.475/-
అదనపు లైను రూ.100/-
+ 5% జి.ఎస్.టి. అదనం

లాడ్జిలో వ్యభిచారం.. ఆరుగురి అరెస్ట్

కూర్మన్నపాలెం: కూర్మన్నపాలెంలోని లాడ్జిపై శుక్రవారం రాత్రి దువ్వాడ పోలీసులు దాడి చేశారు. అక్కడ వ్యభిచారం నిర్వహిస్తున్న ఆరుగురిని అరెస్ట్ చేసి రిమాండ్‌కు తరలించారు. ఈ కేసుకు సంబంధించి సీఐ మల్లేశ్వరరావు తెలిపిన వివరాలివి. కూర్మన్నపాలెం జాతీయ రహదారికి ఆనుకొని ఉన్న నేహా లాడ్జిలో వ్యభిచారం జరుగుతోందని పోలీసులకు సమాచారం అందింది. దీంతో పోలీసులు లాడ్జిపై దాడి చేసి.. రూమ్ నంబర్ 205లో వ్యభిచారం జరుగుతున్నట్లు గుర్తించారు. ఆ రూమ్‌లో ఒక మహిళతో పాటు పురుషుడిని, పక్క రూమ్‌ల్లో వేచి ఉన్న మరో నలుగురిని అదుపులోకి తీసుకున్నారు. నర్సీపట్నానికి చెందిన దుర్గాప్రసాద్ ఒక మహిళను నేరుగా లాడ్జికి తీసుకువచ్చాడని, ఆ తర్వాత మూడు రూమ్‌లు అద్దెకు తీసుకుని ఒక రూమ్‌లో మహిళను, మిగిలిన రూమ్‌ల్లో విటులను ఉంచి వ్యభిచార కార్యకలాపాలు నిర్వహిస్తున్నాడని సీఐ తెలిపారు. నిర్వాహకుడు దుర్గాప్రసాద్‌తో పాటు లాడ్జి రిసెప్షనిస్ట్ బిసాయి, నలుగురు విటులను అరెస్ట్ చేసి రిమాండ్‌కు తరలించారు. అదుపులోకి తీసుకున్న మహిళను సంరక్షణ కేంద్రానికి తరలించామని, కేసు దర్యాప్తు కొనసాగుతోందని సీఐ వివరించారు.

ఎంత ఎండైనా.. అమ్మ ప్రేమ చల్లన



ఏయూక్యాంపస్: పేరుకు వర్షాకాలమే కానీ.. భానుడి ప్రతాపం తగ్గడం లేదు. కొన్ని రోజులుగా నగరంలో ఎండలు ఠారెత్తిస్తున్నాయి. ఇలాంటి వాతావరణంలో శనివారం మధ్యాహ్నం బీచ్ రోడ్డులో కనిపించిన ఓ దృశ్యం ఆకర్షించింది. ఓ కుటుంబం తమ చిన్నారితో కలిసి అడుగులు వేస్తోంది. ఆ సమయంలో ఎండ తీవ్రత పసికందుపై పడకూడదన్న తపనతో.. ఆ తల్లి తన చేతిలోని గొడుగును పూర్తిగా చిన్నారి వైపు తిప్పి నీడ కల్పించింది. తనపై ఎండ పడుతున్నా లెక్కచేయకుండా.. గొడుగు నీడ మొత్తం తన బిడ్డపైనే పడేలా చూపిన శ్రద్ధ.. అమ్మ ప్రేమలోని నిస్వార్థానికి నిలువుటద్దం పట్టింది. – ఫొటో: సాక్షి ఫొటోగ్రాఫర్, విశాఖపట్నం

స్వాతి షాపింగ్ మాల్ ప్రారంభం



షాపింగ్ మాల్‌ను ప్రారంభిస్తున్న సినీ నటి శ్రీలీల

జగదాంబ: జగదాంబ సెంటర్‌లో నూతనంగా ఏర్పాటు చేసిన స్వాతి షాపింగ్ మాల్‌ను సినీ నటి శ్రీలీల శనివారం ప్రారంభించారు. మేయర్ పీలా శ్రీనివాసరావు, ఎమ్మెల్యే వంశీకృష్ణతో కలిసి ఆమె రిబ్బన్ కట్ చేశారు. తక్కువ ధరలకే నాణ్యమైన వస్త్రాలను అందించడం అభినందనీయమన్నారు. అనంతరం 'అగ్గి పెట్టెలో పట్టుచీర'ను ఆవిష్కరించారు. మాల్ వెలుపల తన కోసం వేచి ఉన్న అభిమానులకు అభివాదం చేస్తూ సందడి చేశారు. సంస్థ అధినేత రమణబాబు మాట్లాడుతూ నాలుగు తరాలుగా వస్త్రరంగంలో సేవలందిస్తున్నట్లు తెలిపారు. 50 ఏళ్ల తమ ప్రస్థానంలో వినూత్న ఆవిష్కరణగా అగ్గిపెట్టెలో ఇమిడే పట్టుచీరను వినియోగదారులకు అందుబాటు ధరలో అందిస్తున్నట్లు పేర్కొన్నారు.

అంతర్‌రాష్ట్ర చైన్ స్నాచర్ల అరెస్ట్

చోరీ సొత్తు, బైక్ స్వాధీనం

పీఎంపాలెం: అంతర్ రాష్ట్ర చైన్ స్నాచర్ల ముఠా గుట్టును పీఎంపాలెం పోలీసులు రట్టు చేశారు. కేవలం చోరీ కోసమే ఢిల్లీ నుంచి కొత్త బైక్‌ను పార్సిల్‌లో తెప్పించి, నేరానికి పాల్పడిన ఇద్దరు నిందితులను చాకచక్యంగా పట్టుకున్నారు. వారి నుంచి చోరీ సొత్తుతో పాటు నేరానికి ఉపయోగించిన వాహనాన్ని స్వాధీనం చేసుకుని కటకటాల వెనక్కి పంపారు. పీఎంపాలెం క్రైం సీఐ బి.ఎస్.ఎస్.ప్రకాష్ శుక్రవారం తెలిపిన వివరాలివి.. ఆరిలోవ దుర్గా బజార్‌కు చెందిన మీసాల ఉష, చంద్రశేఖర్ భార్యాభర్తలు. చంద్రశేఖర్ బెంగళూరులో సాఫ్ట్‌వేర్ ఇంజినీర్‌గా పనిచేస్తున్నాడు. సెలవుపై వచ్చిన ఆయన గత నెల 13వ తేదీన భార్యతో కలిసి ఐటీ జంక్షన్ సమీపంలోని మరిడమ్మ ఆలయానికి బయలుదేరారు. కారుషెడ్ కూడలిలోని ఓ వస్త్ర దుకాణంలో చీర కొన్నారు. సాయంత్రం 5 గంటల సమయంలో ఎండాడ-గీతం కాలేజీ రోడ్డులో వెళ్తుండగా.. అదే రోడ్డులో కేటీఎం డ్యూక్ బైక్‌పై వేగంగా వచ్చిన ఇద్దరు ఉష మెడలో ఉన్న 32 గ్రాముల బంగారు పుస్తెల తాడును లాక్కొని పరారయ్యారు. బాధితురాలి ఫిర్యాదు మేరకు పీఎంపాలెం క్రైం పోలీసులు కేసు నమోదు చేసి, దర్యాప్తు ముమ్మరం చేశారు.

డ్యూక్ బైకే పట్టించింది

నగర నేరవిభాగం డీసీపీ కె.లతామాధురి, ఏసీపీ లక్ష్మణరావుల పర్యవేక్షణలో క్రైం సీఐ బీఎస్ఎస్ ప్రకాష్ నేతృత్వంలో ఒక ప్రత్యేక బృందం రంగంలోకి దిగింది. గతంలో జరిగిన స్నాచింగ్‌లకు ఎక్కువగా పల్సర్ బైక్‌లను ఉపయోగించగా, ఈసారి కొత్త డ్యూక్ బైక్‌ను వాడటం పోలీసుల దృష్టిని ఆకర్షించింది. రైల్వే స్టేషన్‌లోని సీసీటీవీ ఫుటేజీని పరిశీలించగా.. డీఎన్ 6ఎస్ ఏడబ్ల్యూ 2169 నంబర్ గల కొత్త కేటీఎం బైక్‌ను ఢిల్లీ నుంచి పార్సిల్‌లో తెప్పించినట్లు కీలక ఆధారం లభించింది. ఆ బైక్‌పైనే స్నాచింగ్ చేశారని నిర్ధారించుకున్న క్రైం టీమ్.. బీచ్‌రోడ్డులో వాహన తనిఖీలు ముమ్మరం చేశారు. ఈ నెల 5న వాహన తనిఖీలు చేస్తుండగా.. పోలీసులు వెతుకుతున్న అదే డ్యూక్ బైక్‌పై ఇద్దరు యువకులు పట్టుబడ్డారు. వారిని ఢిల్లీలోని సులేమాన్ నగర్‌కు చెందిన దీపక్ కుమార్ సింగ్, కుమోద్ కుమార్‌గా గుర్తించారు. విచారణలో వారు నేరాన్ని అంగీకరించారు. వారి వద్ద నుంచి 32 గ్రాముల బంగారు గొలుసు, నేరానికి ఉపయోగించిన డ్యూక్ బైక్‌ను స్వాధీనం చేసుకున్నారు. నిందితులను అరెస్ట్ చేసి రిమాండ్‌కు తరలించినట్లు సీఐ ప్రకాష్ తెలిపారు. కేసును చాకచక్యంగా ఛేదించిన క్రైం సిబ్బందిని ఉన్నతాధికారులు అభినందించారు.